వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు ఖాయం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ మల్లేశం

నర్సాపూర్: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ వంద సీట్లు గెలుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ రాష్ట్రంలో వంద సీట్లు గెలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల వైపు ఇతర రాష్ట్రాలు చూస్తున్నాయన్నారు. ప్రతిపక్షాల నాయకులు బీఆర్ఎస్‌పై ఏమైనా విమర్శలు, ఆరోపణలు చేస్తే వారికి సరైన రీతిలో జవాబు ఇవ్వాలని నాయకులకు చెప్పారు. నర్సాపూర్‌లోని దేవాలయ భూములు త్వరలో ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయని, ఆ భూముల్లో పలు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం పరిశీలకుడు ఎమ్మెల్సీ మల్లేశం మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో మదన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలనుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర అసంఘటిత కార్మిక బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ బబియానాయక్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శేఖర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌గుప్తా, భిక్షపతి, సుధీర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, నగేష్, ఆంజనేయులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు. సమావేశనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని నాయకులు సన్మానించి ఖడ్గం బహూకరించారు. కాగా ఆత్మీయ సమ్మేళనం పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పార్టీ నాయకులతో ర్యాలీ చేపట్టారు.

ధర్మారం భూములు కాపాడాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న కాలేక్, ధర్మారం రైతులు

నర్సాపూర్: ధర్మారం భూములు కాపాడి, సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇప్పించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సీపీఐ జిల్లా కార్యదర్శి కాలేక్ కోరారు. మండలంలోని నత్నాయిపల్లి గ్రామ పరిధిలోని ధర్మారం భూములను సాగు చేసుకుంటున్న పలువురు రైతులు సీపీఐ జిల్లా కార్యదర్శి కాలేక్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కాగా ఎమ్మెల్యే స్పందిస్తూ.. ధర్మారం భూములను సర్వే చేయించేందుకు ప్రత్యేక అధికారిని నియమించేందుకు తాను చర్యలు తీసుకుంటానని చెప్పారు. సర్వే చేసే సమయంలో తాను గ్రామానికి వచ్చి పర్యవేక్షిస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నర్సాపూర్: చెక్కు అందజేస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆమె మంగళవారం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆమె వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్ గ్రామానికి చెందిన వెంకటేశ్‌గౌడ్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె వెంకటేశ్ తండ్రి నారాగౌడ్‌కు తన కార్యాలయంలో రూ. 2 లక్షలఎల్‌ఓసీని అందజేశారు.

నిజాంపేటలో అభివృద్ధి జరిగేనా?

- ప్రారంభం కాని పనులు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని పాలకవర్గం



కరపత్రాలు చూపుతున్న ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ యువకులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గర్గుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా నిజాంపేటలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు, గ్రామ యువకులు ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 35 ఏళ్ల నుంచి మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. పట్టించుకున్న వారే లేరన్నారు. గ్రామంలోని కొందరి స్వార్థ రాజకీయాలతో నిజాంపేట అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. గ్రామంలో అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి నెల రోజులు గడిచిన ఇప్పటివరకు పనులు ప్రారంభించట్లేదని పాలకవర్గాన్ని ప్రశ్నించారు. ప్రాథమిక పాఠశాలకు నిధులు ఉన్నప్పటికీ నేటికి పాఠశాలలో పనులు ప్రారంభం కాలేదని, పాఠశాలలో కనీస వసతులు లేవన్నారు. బీఆర్ఎస్ నాయకులు పోశయ్య, వెల్దుర్తి వెంకటేష్‌గౌడ్, బొప్పాపురం రాజుగౌడ్, గణేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిలో ప్రొటోకాల్ పాటించని అధికారులు

ఎంపీపీ చిందం సబిత ఆరోపణ



మాట్లాడుతున్న ఎంపీపీ సబిత

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో అధికారులు తరచూ ప్రొటోకాల్ ఉల్లంఘిస్తూ మహిళా ప్రజాప్రతినిధులను అవమానాలకు గురిచేస్తున్నారని ఎంపీపీ చిందం సబిత ఆరోపించారు. ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఎంపీపీకే సమాచారం ఇవ్వలేని అధికారులు మహిళా సర్పంచ్‌లను, ఎంపీటీసీలను అడుగడుగునా అవమానాలకు గురిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత తహసీల్దార్‌పై ఉందని స్పష్టం చేశారు. ఈవిషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇకనైనా అధికారులు విధి గా ప్రొటోకాల్ పాటించాలని సూచించారు.

పద్మశాలీలు ఐకమత్యంగా ఉండాలి



పద్మశాలీలతో బాబురావు

పాపన్నపేట(మెదక్): పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండాలని అఖిల భారతీయ పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు పిలుపునిచ్చారు. మంగళవారం ఏడుపాయల్లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 23న హైదరాబాద్‌లో అఖిల భారత సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మెదక్ సొసైటీ అధ్యక్షుడు సంతోష్, కౌన్సిలర్ రుక్మిణి కృష్ణ, ఎంపీపీ శ్రీనివాస్, పాపన్నపేట గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్, మెదక్ ఉపాధ్యక్షుడు షెట్టయ్య, చిన్న శంకరంపేట మండలాధ్యక్షు డు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింలు, ప్రధాన కార్యదర్శి నారాయణ, మెదక్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రంగంపేట నాయకులు పాల్గొన్నారు.

రాయిలాపూర్‌లో స్వచ్ఛభారత్‌పై క్షేత్ర పర్యటన



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): స్వచ్ఛభారత్ మిషన్–2 శిక్షణ కార్యక్రమంలో భాగంగా అధికారులు మండలంలోని రాయిలాపూర్‌లో క్షేత్రపర్యటన నిర్వహించారు. మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీపీ రాజునాయక్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు ప్రజాప్రతినిధులు రాయిలాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని 8 వార్డుల్లో అధికారులు ఎనిమిది బృందాలుగా ఏర్పడి సామాజిక, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వాటి వినియోగం, మురికి నీరుపారుదల, మురికి కాలువలు, చెత్త సేకరణ, పారిశుద్ధ్యంపై సర్వే చేశారు. అనంతరం పాఠశాల వద్ద గ్రామ సామాజిక చిత్రపటాన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శేఖులు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు రామాగౌడ్, రిసోర్స్ పర్సన్ మహిపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..



వివరాలు తెలుసుకుంటున్న గడా ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): ఈ నెల 10న నిధులు లేక.. పనులు సాగక అనే వార్త సాక్షి లో ప్రచురితమైంది. ఈ కథనానికి గడా ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి స్పందించారు. దీంతో కాళ్లకల్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశ్ నిధులు లేక పనులు చేయడం లేదని గడాకు తెలిపారు. దీంతో గడా మాట్లాడుతూ.. నిధులు మంజూరయ్యేలా చూస్తానని, పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వీరి వెంట పీఆర్ డీఈ నర్సింలు, కార్యదర్శి శంకర్‌గౌడ్, వైద్యులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**

శివ్వంపేట(నర్సాపూర్): బాధిత కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని దొంతి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సోము యాదగిరి కొడుకు ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చైర్ పర్సన్ వెంట సర్పంచ్ ఫణిశాశంక్‌శర్మ, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, బీఆర్ఎస్ నాయకులు పిట్ల సత్యానారాయణ, వీరేష్, వెంకటేష్, సత్యనారయణ, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

◆ **పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు**

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలను మంగళవారం వేంకటేశ్వర ఆలయ ధర్మకర్త కిషన్‌రావు ప్రారంభించారు. సర్పంచ్ రాములు, నాగభూషణం, ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామపెద్దలు ఉన్నారు.

◆ **బోరు డ్రిల్లింగ్ ప్రారంభం**

చిన్నశంకరంపేట(మెదక్): మండల పరిషత్ నిధుల ద్వారా గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్లు వేస్తున్నట్లు ఎంపీపీ భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎస్.కొండాపూర్ గ్రామంలో మండల పరిషత్ నిధుల ద్వారా వేస్తున్న బోరు డ్రిల్లింగ్‌కు ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శశిరేఖ, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ సునీత, ప్రసాద్‌గౌడ్ ఉన్నారు.

◆ **కూలీ డబ్బులు చెల్లించాలి**



శివ్వంపేట(నర్సాపూర్): ఉపాధిహామీ కూలీ డబ్బులు చెల్లించాలని కూలీలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన కూలీలు ఉపాధి హామీలో చేసిన పనులకు సంబంధించి సంవత్సరం గడుస్తున్న డబ్బులు రాలేదని వాపోయారు.

◆ **పంచాయత్ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ**

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ యూనిట్ పంచాయత్ రాజ్ మినీ స్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు మంగళవారం నర్సాపూర్ ఎంపీపీ మందిరంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామ్ మనోహర్, నర్సాపూర్ ఎంపీడీఓ సూపరింటెండెంట్, ఉపాధ్యక్షుడిగా అర్చన, లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎన్. రమేశ్, ట్రెజరర్‌గా బలరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మందస్వామి, ఈసీ మెంబర్స్‌గా అలేఖ్య, సీహెచ్. భిక్షపతి, మల్లెశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికారులుగా ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవాచారి, శేఖర్ వ్యవహరించారు.

◆ **బాధిత కుటుంబానికి చేయూత**

చేగుంట(తూప్రాన్): మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చింతకాయల చంద్రంకు బీజేపీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. చంద్రంకు సంబంధించిన అనారోగ్యం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు వారికి రూ.10 వేలను పంపించగా స్థానిక నాయకులు బాల్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్, శేఖర్‌రెడ్డి, నరేష్, భూమయ్య, సంతోష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సాయం**

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ బైతుల్ మాల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ముస్లిం మైనార్టీ షాదీఖానాలో అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థికసాయం పంపిణీ చేశారు. రూ.1,000 చొప్పున 80 మందికి పైగా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, బైతుల్ మాల్ కమిటీ సహాయకులు అబిద్ అలీ, షతారి, మహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, సయ్యద్ నసీర్, అహ్మద్ జోహ్రీ, మాజహర్ హుస్సేన్, బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు ముజీబ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఒమర్ మొహియొద్దీన్, మహమ్మద్ అకీల్, గులాం సజ్జాద్, సయ్యద్ సాధిక్ పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గామంలో ఇటీవల మృతి చెందిన మంగళి నగేశ్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మ్యాడం బాలకృష్ణ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు గొండస్వామి, నార్సింగి మండలాధ్యక్షుడు గోవర్ధన్, అల్లాడి వెంకటేశ్ నగదును వారికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాకి స్వామి, రాజయ్య, బండారి సత్యనారాయణ, శివ, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎంఎస్ఎన్ పరిశ్రమలో రక్తదాన శిబిరం**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట ఎంఎస్ఎన్ పరిశ్రమలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం ఎంఎస్ఎన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎంఎస్ఎన్ పరిశ్రమ ఆవరణలో జనని బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, పరిశ్రమ సిబ్బంది రక్తదానం చేశారు. ఎంఎస్ఎన్ పరిశ్రమ ప్లాంట్ మెడ్ రామచంద్రారెడ్డి, హెచ్ఆర్ మోహన్ ఉన్నారు.

◆ **సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

కౌడిపల్లి(నర్సాపూర్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కౌడిపల్లి ఎస్‌బీఐ మేనేజర్ మధుకర్ చౌహాన్ అన్నారు. మంగళవారం మండలంలోని వెల్మకన్నలో ఉపాధిహామీ పనులు జరిగేచోట కూలీలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాజిపేట రాజేందర్ కూలీలు పాల్గొన్నారు.

◆ **బగలాముఖీ ఆలయంలో పూజలు**

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠంలో మంగళవారం రాత్రి విశేష పూజలు నిర్వహించారు. బగలాముఖీ ఉపాసకుడు, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

◆ **డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ**

రేగోడ్(మెదక్): మండలంలోని గజ్వాడ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు–మన బడిలో భాగంగా డైనింగ్ హాల్ నిర్మాణానికి పాఠశాల హెచ్ఎం నర్సింహరెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నర్సింలు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దీప్తి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మూడో విడత జీవాలు పంపిణీ చేస్తాం



మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): త్వరలోనే యాదవులకు మూడో విడత జీవాల పంపిణీ చేస్తామని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కర్నాల్‌పల్లిలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొని దైవ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. త్వరలోనే వారికి మూడో విడత గొర్రెలు, మేకల పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జనగామ రామాగౌడ్, మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్‌తో పాటు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తా



సునీతారెడ్డికి పండ్లు తినిపిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): గూడూర్‌లో..



తూప్రాన్ పట్టణంలో..

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: పట్టణంలోని మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయ ఆవరణలో రంజాన్ పండగను పురస్కరించుకొని పట్టణంలోని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలకు భూమి కేటాయించి భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని, ఖబ్రస్తాన్‌కు ఐదెకరాల భూమిని రెండు నెలల్లో కేటాయిస్తామని చెప్పారు. ఇఫ్తార్ విందులో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెంలానాయక్, పట్టణ ముత్తవలి ఖాజా మసియోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు, మైనారిటీ నాయకులు చంద్రాగౌడ్, మన్సూన్, హబీబ్‌ఖాన్, కాలేక్, జాఫర్, రవూఫ్ పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గూడూర్ గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రవినాయక్, మురళి, వెంకటేష్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని మసీదులో ముస్లింలకు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ గౌస్,అబ్దుల్ అజీజ్,సర్పంచ్ అమరసేనారెడ్డి, సొసైటీ చైర్మన్లు కొండల్ రెడ్డి, బాపురెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలోని మైనార్టీలకు రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఇఫ్తార్ విందును సాయినగర్ కాలనీలోని మసీదులో ఏర్పాటు చేశారు. మైనార్టీ నాయకులు బురాన్, హైమాద్, షకీల్, అజార్, సమీర్, సత్తార్, ఉమర్, ఫీరోజ్‌పాషా, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సీపీఆర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్‌లో మంగళవారం ఉపాధిహామీ కూలీలకు పనులు జరిగే ప్రదేశంలో సీపీఆర్‌పై ఫీల్డ్‌అసిస్టెంట్ మల్లేశం అవగాహన కల్పించారు. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి కింద పడిపోయి స్పృహ కోల్పోయిన వ్యక్తులకు సీపీఆర్ చేయడంవల్ల ప్రాణాలు కాపాడవచ్చని చెప్పారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటి పరీక్షలను పరీక్షిస్తున్న ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ



శివ్వంపేట(నర్సాపూర్): బోజ్యా తండాలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. మంగళవారం మండలంలోని గుజిరి తండాలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ, ఎంపీడీఓ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాకేష్, కార్యదర్శి నాగరాజు, ఏపీఓ శ్యాంకుమార్, వైద్యారోగ్య సిబ్బంది సంజన, రాధాకృష్ణ, సీసీ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని బోజ్యా తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామాకాంత్‌రెడ్డి, సర్పంచ్ రాజు తదితరులు ఉన్నారు.

రామాయంపేట(మెదక్): మండలంలోని దంతేపల్లి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ సురేశ్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ హన్మంతరావు, ఎంపీటీసీ బుజ్జి, పంచాయతీ కార్యదర్శి రాములు, వైద్య అధికారి శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న సర్పంచ్

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలో రెండు రోజులుగా సాగుతూ వచ్చిన వైపీఎల్ సీజన్ 4 క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో వడ్ల ప్రవీణ్ జట్టుపై సర్పంచ్ వీరారెడ్డి టీం 16 పరుగుల తేడాతో గెలుపొంది ట్రోఫీని అందుకుంది. డీవీఆర్ ఫౌండేషన్, ఎంపీపీ మంజుల సౌజన్యంతో క్రికెట్ పోటీలను నిర్వహించారు.

యువత క్రీడల్లో రాణించాలి



కిట్లు అందిస్తున్న ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గంగారం గ్రామ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జగ్గంపేట గ్రామ యువకులకు ఆయన సోమవారం వాలీబాల్ కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు నాగరాజు, నరేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన



చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

నర్సాపూర్: తడి, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపాలిటీ స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తడి, పొడి చెత్తతో పాటు హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు పట్టణంలోని నాల్గు, ఐదు, ఆరు వార్డుల్లో సాంస్కృతిక కళాబృందం సభ్యులతో పలు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, వార్డు కౌన్సిలర్లు యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం

పెద్దశంకరంపేట(మెదక్): నేరాల నిర్మూలనకు, శాంతిభద్రతల పరిరక్షణకు, ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని ఆదేశాల మేరకు కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు అల్లాదుర్గం సీఐ జార్జ్ తెలిపారు. మంగళవారం మండలంలోని ముసాపేటలో నలుగురు ఎస్ఐలు, 40 మంది పోలీసులతో 250 ఇళ్లను తనిఖీ చేసి, సోదాలు చేశారు. అనంతరం గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, సీఈఐఆర్(దొంగతనం ఫోన్ల రికవరీ) లపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు బాలరాజు, సత్యనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, లింగం, ఎఎస్ఐ అశోక్, సిబ్బంది, కో ఆప్షన్ యాదుల్‌హుస్సేన్, పీఏసీఎస్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కనీసం వేతనాలు చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న వీఓఏలు

మెదక్ కలెక్టరేట్: తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని వీఓఏలు మంగళవారం మెదక్ కలెక్టరేట్ గేటు ఎదుట నిరవధిక సమ్మె చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్, ప్రధాన కార్యదర్శి స్వరూపరాణి, కోశాధికారి కవిత, వెంకన్న, నర్సింలు, పద్మ, రేణుక, సంతోష, శ్రీశైలం, సంజీవరెడ్డి జిల్లాలోని ఆయా మండలాల వీఓఏలు పాల్గొన్నారు.

భూములను మళ్లీ సర్వే చేయాలి

నర్సాపూర్: మండలంలోని పలు గ్రామాల పరిధిలోని భూములను రీ సర్వే చేయాలని ఆయా గ్రామాల రైతులు సీపీఐ జిల్లా కార్యదర్శి కాలేక్ ఆధ్వర్యంలో ఎఫ్ఆర్ఓ అంబర్‌సింగ్‌కు మంగళవారం వినతిపత్రం అందచేశారు. మండలంలోని పిల్లికుంట తండా, పోచమ్మతండా, నాగోనికుంటతండా, అహ్మద్‌నగర్, ఖాజీపేట తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. కాగా ఎఫ్ఆర్ఓ స్పందిస్తూ.. సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.